



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం 14 జులై 2025 పేజీలు 04

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది





**- అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తాం - విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట - ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం - కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణం- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మంచిర్యాల ప్రతినిధి / లక్షేటిపేట**
**సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కుమార్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజె అధికారి ఖుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ రావు, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి నూతన మెనూ ఖచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల నియామకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

( మిగితా....2లో )

# కనిపించని చందమామ




## మహిళలు అన్ని రంగాలలో శక్తివంతులుగా ఎదగాలి

**నిర్మల్ జులై 13, సూర్య మేజర్ న్యూస్.**



మహిళలు అన్ని రంగాలలో శక్తివంతులుగా ఎదిగి రాజకీయ రంగాల వైపు కూడా దృష్టిని మల్లించాలని ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఆదివారం మహిళా స్వరాశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు సమాన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా స్వరాశక్తి ధ్రువపత్రాలను అందజేశారు. ఇందులో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**- ఈ నెల 18 న పెళ్లి, అంతలోనే అనంత లోకాలకు**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద బైక్ అదుపు తప్పి ఇద్దరు వ్యక్తుల మృతి చెందిన ఘటన ఆదివారం రోజున చోటు చేసుకుంది ఖానాపూర్ పోలీసులు తెలిపిన వివరాల జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామానికి చెందిన చొప్పదండి గంగన్న, కమల దంపతుల కుమారుడు చొప్పదండి లక్ష్మణ్ తన పెళ్లికి సంబంధించి బంధువులకు పత్రికలు ఇచ్చేందుకు ఆదివారం నిర్మల్ జిల్లాకు వెళ్ళాడు. తన స్నేహితుడు జశ్వత్ తో కలిసి ద్విచక్ర వాహనంలో ఖానాపూర్ మండల కేంద్రంలోని కొమరం భీమ్ చౌరస్తా సమీపానికి రాగానే బైక్ అదుపుతప్పి కల్వర్టకు ఢీకొని చెట్లపొ దల్లో పడిపోయింది. ఈ ప్రమాదంలో లక్ష్మణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అతని స్నేహితుడు జశ్వత్ కూడా గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు జస్వంత్ తల్లి భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖానాపూర్ సిఐ అజయ్ మరియు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

సూర్య www.suryaa.com

సోమవారం 14 జులై 2025


# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**- అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**- ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తాం - విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట - ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

మొదట పేజీ తరువాయి...

దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ దండేపల్లి మండలం అందుగులపేట (వెల్గనూర్) గ్రామంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 90 శాతం బ్యాంకు రుణం, 10 శాతం గ్రామ సంఘాల వాటాతో రోజుకు సుమారు 4 వేల 500 నుండి 5 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి జరిగి సంవత్సరానికి దాదాపు 51 లక్షల రూపాయల రాబడి వస్తుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో 1 కోటి 63 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో 2/200 కి.మీ. నుండి 3/100 కి. మీ. కొరకు 900 మీటర్ల మేర సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 80 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 48 లక్షల రూపాయలతో 4 అంగన్వాడి భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 1 కోటి రూపాయలతో ఎస్.సి.ఎస్.డి.ఎఫ్. క్రింద సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం చిన్న గోపాల్ పూర్, ర్యాలీ గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్.టి.ఎస్.డి.ఎఫ్., ఎస్.సి.ఎస్.డి.ఎఫ్ నిధులతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేంపల్లి, పోచంపహాడ్ శివారులలో 212 ఎకరాల భూమి విస్తీర్ణంలో 30 కోట్ల రపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఐ. టీ./ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా ఆర్థిక అభివృద్ధి కోసం సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్. టి. సి. బస్సులు నడిపించేందుకు 600 బస్సుల ప్రతిపాదనలో 150 బస్సులను ఇవ్వడం జరిగిందని, త్వరలో 450 బస్సులను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ, పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి భవనాల ఏర్పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 70 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. 29 లక్షల పంప్ సెట్లను 17 వేల కట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల



రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా డబ్బులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి మొదలు పెడతామని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా 6 లక్షల 70 వేల ఎకరాలకు సోలార్ పంపుసెట్లను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, ప్రారంభించిన అతి తక్కువ కాలంలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు హాజీపూర్ మండలం వేంపల్లి లో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయబడి పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. జిల్లాలోని 863 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 80 కోట్ల రూపాయల చెక్కులు అందజేశారు. 8 మంది ప్రమాద బీమా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. రుణ బీమా సంబంధించి 73 లక్షల 37 వేల రూపాయలను 83 మంది సభ్యులకు అందజేశారు. వడ్డీ లేని రుణాలు 8 వేల 750 మందికి 17 కోట్ల 78 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులో 212 ఎకరాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా రాబోయే రోజులలో 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని, పెద్ద మొత్తంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. అటవీ శాఖ సంబంధించిన నూతన వాహనాలను ప్రారంభించి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కనిపించని చందమామ వినిపించని బేతాళ కథలు


**- సెల్ ఫోన్ మాయలో పిల్లలు**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

చందమామ కనిపించడం లేదు అంటున్నారని ఆశ్చర్యపోతున్నారా.. అవును ముమ్మాటికి ఇది నిజం. చందమామ అనే పిల్లల కథల పుస్తకం కనుమరుగై చాలా సంవత్సరాలు అవుతుంది. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్న రోజులలో చిన్న పిల్లలకు కథలను నానమ్మలు, అమ్మమ్మలు, తాతలు, కుటుంబంలోని పెద్దలు చెప్పేవారు. ఈ కథలు ఒకతరం నుంచి ఇంకో తరానికి విని చెప్పడం ద్వారా వ్యాప్తి చెందేవి. జానపద గేయాల రూపంలో కూడా కథలు చెప్పేవారు. పుస్తకాల ముద్రణ సరిగా లేని ఆ రోజులలో ప్రజలు తాము విన్న కథలను గుర్తుపెట్టుకొని ఇంకొకరికి చెప్పేవారు. పుస్తకాల ముద్రణ ప్రారంభమైన తర్వాత పిల్లలకు కొరకు చందమామ, బాలజ్యోతి, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి అద్భుతమైన కథల పుస్తకాలు ముద్రించబడినవి. ఈ పుస్తకాలు చదవడానికి పాఠశాల విడిచిన వెంటనే పిల్లలు గ్రంథాలయానికి పరుగులు తీసేవారు.

### ఆకర్షించే ఫోటోలు కథలు

ఈ పుస్తకాలు ఎంతో ఆకర్షణీయంగా ఉండేవి. ఆకర్షించే ఫోటోలు ఈ పుస్తకాలలో ముద్రించేవారు. బొమ్మలతో కూడిన కథలు పుస్తకాలు పిల్లల మనస్సులను దోచుకునేవిగా ఉండేవి. పుస్తకాల ముద్రణ ప్రారంభం కావడంతో ప్రజలు వాటిని కొని వారి పిల్లలకు ఇచ్చేవారు. పిల్లలు ఈ కథల పుస్తకాలు చదివి ఆనందించేవారు. పిల్లలకు కథల పుస్తకాలు చదవడం ద్వారా నీతి, నిజాయితీ, సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, బాధ్యతాయుతంగా ఉండడం, సమస్య సాధన లాంటి మంచి అలవాట్లు వచ్చేవి. ఆ రోజుల్లో చందమామ కథల పుస్తకంలోని బేతాళ కథలు పిల్లలను ఎక్కువగా ఆకర్షించేవి. పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టు పై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి రాసాగాడు అని బేతాళ కథ ప్రారంభమవుతుంది. చందమామ కథలో చదివా






రెక్కల గుర్రాలు ఉంటాయని నమ్మడానికి ఎంత బాగుందో... బాలమిత్ర కథలో చదివా పగడపు దీవులు ఉంటాయని నమ్మడానికి ఎంత బాగుందో అని ఒక సినిమాలో ఈ పుస్తకాల పైన పాట ఉంది అంటే పుస్తకాలు ఆనాడు ఎంత ప్రజాదరణ పొందినవో అర్థమవుతుంది. ఈ పుస్తకాలలో రాజుల కథలు, జంతువుల కథలు, రెక్కల గుర్రాల కథలు, పగడపు దీవుల కథలు, బాల వినోదం, పదవినోదం, పజిల్స్, అంకెల గారడి లాంటివి పిల్లలను ఎంతో ఆకర్షించేవి. ఇలా పుస్తకాలు చదవడం వలన ఆనాటి విద్యార్థులలో పఠన సామర్థ్యం, వినికిడి సామర్థ్యం చాలా పెరిగేవి.

### స్మార్ట్ ఫోన్ మాయలో పిల్లలు

స్మార్ట్ ఫోన్ రావడంతో పిల్లలు ఫోన్ కు బానిస



అయినారు. పొద్దున నిద్ర లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు వారికి ఫోనే ప్రపంచం అయ్యింది. ఫోను ప్రభావం వలన చాలామంది చిన్నపిల్లలకు త్వరగా మాటలు రావడం




లేదు. విద్యార్థులకు చదవడం రాయడం రావడం లేదు. ఫోను కు అలవాటు పడిన విద్యార్థులలో క్రమశిక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఫోనులో విద్యార్థులు ఫ్రీ ఫైర్ లాంటి ఆటలు ఆడుతూ వారి జీవితమును నాశనం చేసుకుంటున్నారు.

# పొలాల అమావాస్య పర్వదినాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ప్రకటించాలి

**బెల్లంపల్లి, జూలై 13, సూర్య మేజర్ న్యూస్:**

కార్మిక, బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు డా"వివేక్ వెంకటస్వామిని కలిసి పొలాల అమావాస్య పర్వదినాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించి పెద్ద ఎత్తున జరుపాలని వినతిపత్రం ఇచ్చిన నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు.నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి మరియు జిల్లా అధ్యక్షులు గుమాస శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి నేతకానీలు ఎంతో పవిత్రంగా కనుల పండువగా పాడి పంట పనులు అయ్యాకా వాటిని కడిగి పెద్దలకు కొత్త బట్టలు పెట్టి బియ్యం ఇచ్చి చెరువులో గురుగులు అంపి కనుల పండువగా జరుపుకునే పండుగ పోలాల అమావాస్య ఆ రోజును నేతకాని మహర్ ప్రజలు నివసిస్తున్న గోదావరి పరివాహక ప్రాంతం అంతా సెలవు దినంగా ప్రకటించి పండుగను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలో నియమించే ఛైర్మన్ పదవులు మరియు ఇతరా రాష్ట్ర జిల్లా నామినేటెడ్ పదవులు నేతకాని మహర్ సమాజానికి కేటాయించాలి. అప్పటి పిసిసి అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులపొలాల అమావాస్య పర్వదినాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ప్రకటించాలి ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎలక్షన్స్ సమయంలో ధర్మపురి నియోజకవర్గంలోని రాజారాం పల్లి భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం అని మాట ఇచ్చారు. ఇది వరకు ఇంకా కార్పొరేషన్ ప్రకటించలేదు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తమరి చొరువతో విలైనంత త్వరగా నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేలా చూడాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్ కుమార్, జనగాం తిరుపతి,సోదరి తిరుపతి,గట్టు శివాలింగం,రావుల తిరుపతి,కుమ్మరి దేవాజీ, దుర్గం బాపు,దాగామ బాపు,మధు,రామయ్య,కామెర తిరుపతి,దాగామ రాఘవ దుర్గం చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉంటేనే ప్రభుత్వ బడులపై నమ్మకం పెరుగుతుంది

**నిర్మల్,జులై 13,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక సంఘ భవనంలో జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి పర్యవేక్షణ విద్యా ప్రమాణాల పెంపుపై సమీక్షలు వంటి చర్యలు చేపట్టింది. కానీ ఇటీవల కాలంలో గణనీయంగా ప్రభుత్వ పాఠశాలలో రిటర్మెంట్ రూపంలో ఖాళీలు ఏర్పడుతున్నాయి. కానీ ఆయా స్థానాల్లో సంబంధిత విషయ నిపుణులను ఉపాధ్యాయులను సరిపడా చేయడంలో విద్యాశాఖ విఫలం అవుతుంది. దీనివల్ల ప్రభుత్వ బడులపై మరియు విద్యారంగంపై ప్రభావం పడి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. కావున విద్యాశాఖ అధికారి యంత్రాంగం తక్షణమే ఖాళీలు అయిన పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా




ప్రయత్నాలు చేయాలి. అంతేకాకుండా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.317 జిఓ. వాళ్ల నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా కేటాయింపులు చేసి న్యాయం చేయాలి. ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులను ఏర్పాటు చేయాలి. బోధన అంశాలను సక్రమంగా స్వేచ్ఛపూరిత వాతావరణంలో నిర్వర్తించడానికి అవకాశం కల్పించాలి. రిపోర్ట్ సేకరణ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసినట్లయితే ఉపాధ్యాయులు కేవలం బోధన అంశాల పట్ల మాత్రమే శ్రద్ధ వహించి విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే అంశాలకు ఎక్కువ న ్ వ ు య ్ ం ం కేటాయించగలుగుతారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ నిర్మాణాత్మకమైన అంశాలపై నిపుణులతో చర్చించి సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులపై విశ్వాసం పెరుగుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా ఇంచార్జ్ గోనెల శశిరాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్,జిల్లా నాయకులు జి.రాజేశ్వర్,అశోక్,ఆర్.రాజేశ్వర్,చంద్రప్రకాష్ జైస్వాల్,ముత్యం,రాజశేఖర్,అజయ్,అరుణ్,రామ్ నరేష్,డి. శ్రీనివాస్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన బాల్యమిత్రులు

**కాగజ్నగర్ ,జులై 13, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ ఏల్పుల



రాజేందర్ ను ఆదివారం కాగజ్ నగర్ పట్టణ బాల భారతి ఉన్నత పాఠశాల (95-96) బ్యాచ్ బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తమతో చదువుకున్న ఎల్పుల రాజేందర్ ఈరోజు కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం తమకు ఎంతో ఆనందంగా ఉన్నదని ఇంకా ఎంతో ఉన్నతమైన స్థానంలో ఎదగాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ప్రమాదాల నివారణకే పొడవాటి స్తంభాలు ఏర్పాటు

**దస్తురాబాద్, జులై 13 సూర్య మేజర్ న్యూస్**



విద్యుత్ ప్రమాదాల నివారణకే రహదారికి ఇరువైపులా ఉన్న చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పొడవాటి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ లైన్మెన్ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పొడవాటి విద్యుత్ స్తంభాలను అమర్చారు. గతంలో చిన్న స్తంభాలు ఉండటం రహదారి బీటీ రోడ్డుగా మారడంతో స్థిన స్థంబాలు వలన విద్యుత్ ప్రమాదాలు తరచూ జరుగుతూ విద్యుత్ అంతరాయం కలుగుతుండడంతో ఉన్నత అధికార ఆదేశాల మేరకు పొడవాటి విద్య స్తంభాలను వేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ప్రేమ్ నజీర్ బద్రి చంటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి బోరున ఏడ్చిన రైతు

**సారంగాపూర్, జులై 15,సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన అంబటి భూమన్న అనే రైతు యొక్క గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ఆయన బోరున విలపించారు. గత 15 సంవత్సరాలుగా ఒక కుటుంబ సభ్యులుగా ఆప్యాయతతో పెంచుకుంటున్న గేదె అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ఆయన రోదించారు.చనిపోయిన గేదె విలువ 85000 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.గేదె గడ్డిమేస్తుండగా ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో గేదె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## ఘనంగా ఫోటో భవన్ వార్షికోత్సవ వేడుకలు

**మందమర్రి, జులై 13, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో భవన్ నిర్మాణం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వార్షికోత్సవాన్ని




అద్వితీయంగా నిర్వహించారు. రెండోవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలో గల ఫోటో భవన్ లో జెండాను అసోసియేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి ఆవిష్కరించారు. అనంతరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ తమ నైపుణ్యాలతో శాశ్వత జ్ఞాపకాలను ఛాయాచిత్ర రూపంలో అందించే ఫోటో, వీడియో గ్రాఫర్ ల భవిష్యత్తు మున్ముందు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉండి అసోసియేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనుకయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఆదెపు అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అనిదర్ రెడ్డి, ఆర్ సుజిత్, నక్క పవన్, తాళ్లపల్లి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్రచార కార్యదర్శులు పసుల రవి, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ, జూపాక సది, సర్వ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ, జాడి ముకుందం, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్వాస తిరుపతి, కుటుంబ భరోసా ఇన్చార్జి నూనె సురేష్, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖంగా ఉండాలని బోనమెత్తిన టిడిపి నాయకుని కుటుంబ సభ్యులు.

**కాగజ్ నగర్,జులై 13, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్లో మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా కుటుంబ సమేతంగా ఆదివారం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండా లని అమ్మవారినీ ప్రార్థించిన తెలుగుదేశం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జి.,టిడిపి ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుల్లపల్లి ఆనంద్ వారి కుటుంబ సభ్యులు.



## రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు-ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**భైంసా టౌన్,జులై 13,సూర్య మేజర్ న్యూస్**

రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని, పేదవాడికి ఆర్థిక సహాయం



అందాలన్న ఉద్దేశంతో పనిచేస్తున్నామని బిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌లో అన్నారు. ఆదివారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో 135 మందికి 42 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు తనకు సేవ చేసే అవకాశాన్ని ఐదు సంవత్సరాలపాటు కల్పించాలని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు నా బంధుమిత్రులేనని అన్నారు. పేదవాడు కష్టాల్లో ఉంటే తనవంతుగా ఆదుకుంటానన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలన్నారు. సీఎంఆర్ఎఫ్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 18 నెల కాలంలో 3000 మందికి ఎనిమిది నుంచి పది కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయని ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఒక శాసనసభ్యునిగా నియోజకవర్గంలో ప్రజలకు ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు చెబుతున్నట్లు చెప్పారు.

### ప్రజా తీర్పును మాజీ ఎమ్మెల్యేలు గౌరవించాలి

ప్రజలు ఎన్నికల్లో తమ నేత ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కు పట్టం కట్టారని, ప్రజా తీర్పును గౌరవించాల్సిన అవసరం మాజీ ఎమ్మెల్యేలపై ఉందని బిజెపి మండలాల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నవీన్, సుష్మా రెడ్డి, బెల్ తరోడా మాజీ సర్పంచ్ సాయినాథ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, నాయకులు పండిత్ రావ్,భోజన్న, సుదర్శన్, నియోజకవర్గ కో కన్వీనర్ సుమన్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వైఖరి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి నిధులు లేకుండా, ఇప్పుడేమో కాంగ్రెస్ లో చేరి నేను నిధులు తెచ్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వం నుండి ఏ నిధులు వచ్చిన అవి ఎమ్మెల్యే ఖాతాలోనే ఉంటాయన్న విషయాన్ని గమనించాల్సిందిగా సూచించారు. నిన్న జరిగిన మంత్రుల మీటింగ్లో బాసరను అభివృద్ధి చేయకుంటే బిక్షాటన చేసి ఆలయ అభివృద్ధిని చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ చెప్పడం అంటే ఆయన ప్రశ్నించే తీరులోనే పవర్ ఉందన్నారు. రోజుకు 18 గంటల పాటు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యేని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి నాయకులు, అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న బత్తుల సరిత

**మందమర్రి, జులై 13, సూర్య మేజర్ న్యూస్.**

తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ సామాజిక సేవలు అందించినందుకు గాను మందమర్రి వాస్తవ్యులు బత్తుల సరితకు "హానర్ ఇన్ సిఎయుఎస్ఎ" గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్,



తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల లోని వివిధ రంగాలలో ప్రావీణ్యం కలిగిన కళాకారులకు తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో అవార్డులు అందించారు. ఈ సందర్భంగా బత్తుల సరిత మాట్లాడుతూ నేను చేసినటువంటి సామాజిక సేవలను గుర్తించి తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ సమస్త అధినేత డాక్టర్ మాచారం గౌరీ శంకర్, బట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ అవార్డును అందుకోవడం నాకు చాలా సంతోషకరంగా ఉందని, సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనతోపాటు వివిధ రంగాల్లో పురస్కారాలు అందుకుంటున్న ప్రతి ఒక్క కళాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డును అందుకోవడం తన అదృష్టంగా భావిస్తూ ఈ సత్కారం, గౌరవం, అభిమానం, ఎన్నటికీ మరువలేనని ఇంకా మరింత బాధ్యతతో సామాజిక సేవ రంగంలో తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న బత్తుల సరిత ను పలువురు అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పట్ల హర్షం




**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ ఆమోదం అయిన సందర్భంగా ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ సామాజిక వర్గాలకు 42% రిజర్వేషన్లను ప్రకటించిన నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం హర్షాతిరేకంతో పాలాభిషేకం నిర్వహించామని, బీసీల సంక్షేమానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల అంశంపై ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలో బిసి లకు పెద్ద పీట వేశరన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావాలి సంతోష్, పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, పీ ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీమ్ ఖాన్, షౌకత్ పాషా, నాయకులూ శ్యామ్ మోహన్ రావ్, జన్నారపు శంకర్, మణిచరణ్, తారక్క, కంటం రవి, మిర్జా బేగ్ శేషాద్రి,కొండ నారాయణ, సజ్జు,షారు, లాండేరి రమేష్, గొర్రె గంగధర్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- యాభై ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు. - సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి - పూర్వ హెడ్ మాస్టర్ జి. వెంకటయ్య.**

**బెల్లంపల్లి, జూలై 13, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని గౌట్ హైస్కూల్( జిల్లా పరిషత్ హైస్కూల్) చెరువు కట్ట బడి పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం పాఠశాల




ఆవరణలో ఘనంగా జరిగింది.1974-75లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు యాభై ఏళ్ల తర్వాత తాము చదువుకున్న స్కూళ్లో నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులతో ఒకే చోట కలుసుకోవడం సంతోషించ దగ్గ విషయమన్నారు. వారు బోధించిన పాఠాలు చెప్పిన క్రమ శిక్షణతోనే ఉన్నతంగా ఎదిగామనీ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ హెడ్మాస్టర్ జీ. వెంకటయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు, సింగరేణిలో ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమన చేసి ఉంటారని వారు నేడు కుటుంభానికే పరమితం కాకుండా సమాజ హితం కోసం సమాజంలో భాగస్వాములై సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు గట్టు శ్రీహరి,ఎస్ జగన్నాథరావు,కృష్ణారావు,ప్రస్తుత హెడ్మాస్టర్ మాధవి,ఉపాధ్యాయులు సతీష్,పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ హెడ్ మాస్టర్‌తో పాటు పూర్వ ఉపాధ్యాయులకు వస్త్రాలు పెట్టి,పూలమాల,శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలు అందజేశారు.

## మాదాపూర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ జూలై 13 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులతో 25 లక్షలు మంజూరు చేయించి మాదాపూర్ గ్రామస్తులకు 25 లక్షలు మంజూరు చేయించిన ప్రోసిడింగ్ కాపీని అందజేశారు. మాదాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, మండల కన్వీనర్ శివారెడ్డి, ప్రతాప్,గులాబ్, గఫార్ తదితరులు ఉన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల,జులై 13, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కొరకు అర్హులైన ట్రాన్స్ జెండర్‌ల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్, ఫొటో, వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి, అర్హత గల ట్రాన్స్ జెండర్లు www.wdsc.telangana.gov.in వెబ్ సైట్లో ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 040- 24559050 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## యాదవ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ జులై 13, సూర్య మేజర్ న్యూస్.**

స్థానిక టీఎన్జీవోస్ భవన్లో యాదవ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బక్కి భాస్కర్ విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శిగా ఎం. లక్ష్మీపతి మరియు ఆర్థిక కార్యదర్శిగా మంచాల నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల,జూలై 13,సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొందడం ద్వారా సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవ, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాదిపొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దివ్యాంగులు ఉపాధి, పునరావాస పథకం అమలు చేస్తుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా 50 వేల రూపాయలు, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు 25 యూనిట్ల ద్వారా 50 వేల రూపాయలతో పాటు బ్యాంకు లింకేజి లోన్ 1 లక్ష రూపాయలు, 2లక్షల రూపాయలు, 3 లక్షల రూపాయల రుణాలు మొత్తం 28 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతుందని, అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్ లైన్ లో www.tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు కనీస దివ్యంగత్వం 40 శాతం పైన ఉండాలని,21 నుండి 55 సంవత్సరాల వయస్సు లోబడి ఉండాలని, ఆదాయ పరిమితి 1 లక్ష 50 వేల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షల రూపాయలు పట్టణ ప్రాంతాలలో ఉండాలని, గత 5 సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలని, కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటారని, సాంకేతిక పరిపక్వత కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో సదరం సర్టిఫికేట్, ఆదార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ దృవీకరణ పత్రం, నివాస దృవీకరణ పత్రం, వయస్సు నిర్ధారణ పత్రం, కుల దృవీకరణ పత్రం, విద్యార్హతలు, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత పరచవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బుజ్జిబాబు కుటుంబానికి అండగా ఉంటాం

**- లచ్చవ్వ ఫౌండేషన్ చైర్మన్ కుర్ర గంగాధర్**

**కడెం,జూల్కె 13,సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు బండపెల్లి బుజ్జిబాబు కుటుంబాన్ని లచ్చవ్వ ఫౌండేషన్ చైర్మెన్ కుర్ర గంగాధర్(డజ్జు యాదవ్) పరామర్శించి,వారికి ఆర్థిక సహాయాన్ని అందిచారు.అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటామని, బుజ్జిబాబు పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు ఇబ్బంది అయినపుడు తమను సంప్రదించాలని, తప్పక సహకరిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండెషన్ సభ్యులు దీపక్, గోపి, కిట్టు, నేదూరి రాజన్న, బొల్లేష్, మేషక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడంలో... నవ దంపతులకు ఎందుకు ఎడబాటు!? అత్త - అల్లుడు ఎదురు పడకూడదనే ఆచారం.., దీనితో కలిగే అనర్థాలేంటి?

**జన్నారం, జూలై 13, సూర్య మేజర్ న్యూస్ :** ఆషాడం అందరికీ ఇష్టమైన, కొత్తగా పెళ్లయిన దంపతులు మాత్రం ఈ మాసం వస్తుందంటే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంటారు. వివాహం అయిన తర్వాత వచ్చే తొలి ఆషాడంలో కొత్తగా అత్తగారింటికి వచ్చే కోడలు, అత్తగారు ఒకే



చోట ఉండకూడదు, ఒకరికి ఒకరు ఎదురు పడకూడదని చెబుతూ ఉంటారు.అంతేకాకుండా,సాగు పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉంటారు.కాబట్టి కొత్త అల్లుడికి మర్యాదల విషయంలో లోటు వస్తుందని ఉద్దేశంతో కూడా ఎడబాటుగా ఉంచుతారు...!ఆషాడ మాసంలో కొత్త దంపతులు కలిసి ఉండరాదనే ఆచారాన్ని ఎందుకు పాటిస్తారు? దీనివల్ల కలిగే అనర్థం ఏమిటి..? అసలు కలిసి ఉంటే ఏమవుతుంది.?ఆషాడ మాసం కాదిది, నవ దంపతుల సరస శృంగారాల సురభిల సింగారాల, ప్రతిమల ప్రణయాల, వియోగాల, విరహాల ఆషాడమాసం అంటూ ఒక కవి దీనిని క్లుప్తంగా వర్ణించాడు.ఆషాడంలో కొత్తగా పెళ్లైన జంటలకు ఎడబాటు తప్పదు. అత్త – అల్లుడు ఎదురు పడకూడదని అంటారు. దీని వెనుక కూడా ఒక అర్థం ఉంది. పూర్వకాలంలో వ్యవసాయమే జీవనాధారం. సంపాదన మాట అటుంచి తినడానికైనా కొన్ని గింజలు ఉండాలని,కొత్త వలపు మోజులో పడి జీవనాధారమైన వ్యవసాయాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేస్తారో అని ఈ నిబంధన పెట్టారు. అంతేకాదు, ఈ మాసంలోని వాతావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. చల్లని వాతావరణం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు అంటూ వ్యాధులుగా చాలా ప్రబలుతాయి. ఇలాంటి సమయంలో కొత్త పెళ్లికూతురు గర్భం దాల్చితే పుట్టబోయే బిడ్డ మీద వాటి ప్రభావం ఉంటుంది అనేది శాస్త్రీయ నమ్మకం. పిండానికి తొలి మూడు నెలలు చాలా ముఖ్యం. ఆ సమయంలోనే అవయవాలు ఏర్పడుతాయి. కావున ఈ నెలలో వధువు పుట్టింటిలో ఉండటమే క్షేమమని పెద్దలు ఆచారంగా పెట్టారు. అదేవిధంగా ఈ ఆషాడాన్ని అనారోగ్య మాసంగా పేర్కొంటారు. ఈదురు గాలులతో వర్షం కురుస్తుంది. కాలువలలోను, నదులలోను ప్రవహించే నీరు అపరిశుభ్రంగా ఉంటుంది. మలినాలతో కూడిన నీటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది. ఇవన్నీ గర్భిణీ ఆరోగ్యంపై ప్రభావం చూపడంతో కడుపులోని పిండం కూడా అనారోగ్యం బారిన పడుతుంది.అదేవిధంగా ఆషాడం తర్వాత వచ్చే శ్రావణమాసంలో వ్రతాలు, నోములు జరుగుతాయి. ఈ నెలలో దాదాపు అన్ని మంచి రోజులే ఉంటాయి.ఆ శుభ ఘడియలలో గర్భధారణ జరిగితే మంచిదని పెద్దల నమ్మకం.జన్మించిన సమయం కన్నా, గర్భధారణ సమయం ముఖ్యమని పూర్వకాలంలో భావించేవారు. ఆషాడంలో గర్భం దాల్చితే 9 నెలలకు అంటే చైత్రానికి పూర్తవుతుంది. ఆ సమయంలో ఎండకు పుట్టిన పిల్లలు, బాలింతలు తట్టుకోలేరని ఈ నియమం పెట్టారు. అలాగే ఒక నెల వియోగం తర్వాత కలుసుకుంటే అన్యోన్య దాంపత్యాన్ని పొందుతారు అని కూడా అంటారు. పూర్వకాలంలో కొత్తగా పెళ్లైన యువకులు ఆరు నెలల పాటు అత్తగారి ఇంట్లో ఉండే సంప్రదాయం ఉండేది. కష్టపడి పని చేయవలసిన యువకులు అత్తవారింట్లో కూర్చుంటే, వ్యవసాయ పనులు జరగవు. వర్షాధారంగా పంటలు పండించుకోవడం వల్ల సకాలంలో విత్తనాలు చల్లకపోతే సంవత్సరమంతా ఆకలితో మాడిపోవాల్సిందే. అందుకే కొత్తకోడలు పుట్టింటిలో ఉండాలి. అల్లుడు అత్తగారి ఇంటి వైపు చూడకూడదని నియమం పెట్టారు.ఈ ఆచారం అనాదిగా కొనసాగుతూనే ఉంది. ఈ విషయంలో జన్నారం మండలానికి చెందిన పలువురు పురోహితులను సంప్రదించగా ఈ ఆచారం అనాదిగా వస్తోందని తెలిపారు. కోడలు ఆషాడంలో అత్తవారింట్లో ఉంటే రకరకాల అనార్థాలు ఎదురవుతాయనే ప్రచారం మాత్రం ఉందని తెలిపారు. అత్తకు అల్లుడు ఎదురుపడకూడదనేది సైతం చెప్పుకుంటున్నారని, వీటినే ప్రస్తుత పరిస్థితుల్లో నమ్ముతున్నట్లు తెలిపారు.

## కొట్టాల పోచమ్మ బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ జూలై 13 సూర్య మేజర్ న్యూస్:** బోనాల పండుగ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు పూజలు చేశారు. బోథ్ మండల కేంద్రంలో బోనాల పండుగ జాతరను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. భక్తులు ఎమ్మెల్యే అనిల్ యాదవ్ కు అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ జాతరలో పోతురాజులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ బోనాల పండుగ జాతర కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తులా శ్రీను, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్,మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఆయా మండలాల టిఆర్ఎస్ నాయకులు ప్రజలు తదితరులు ఘనంగా ఈ జాతర నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.